క్లుప్తంగా

ఆధార్ క్యాంపు సద్వినియోగం చేసుకోవాలి



క్యాంపును పరిశీలిస్తున్న సర్పంచ్ రేణుక

గన్నేరువరం: గ్రామంలో ఏర్పాటు చేసిన ఆధార్ అప్డేట్ క్యాంపును ప్రతి ఒక్కరూ సద్విని యోగం చేసుకోవాలని జిల్లా మేనేజర్ శ్రీని వాస్‌రెడ్డి అన్నారు. గురువారం మండలంలోని మైలారం గ్రామంలో ఏర్పాటు చేసిన ఈ క్యాం పును సర్పంచ్ దుడ్డు రేణుకతో కలిసి ప్రారం భించారు. ఆధార్ నమోదు చేసుకుని 10 ఏళ్ల పూర్తయిన అప్డేట్ చేసుకోవాలని తెలిపారు. కేంద్ర, రాష్ట్ర పథకాల ప్రయోజనాలు, బ్యాం కు, సబ్సిడీ, ఫించన్ తదితర స సేవలు పొందే వారికి ఎలాంటి ఇబ్బందులు ఉండవన్నారు. తప్పులు సైతం సవరణ చేసుకోవాలని, ఓటర్ ఐడీ కార్డు, బ్యాంకు పాసు పుస్తకం, డ్రైవింగ్ లైసెన్స్, ఉపాధిహామీ జాబ్‌కార్డు, పాస్‌పోర్టు, పాన్‌కార్డుల్లో ఏదైనా తీసుకుని రావాలని కోరారు. కార్యక్రమంలో టీఎస్ మేనేజర్ సురేశ్, డీఎం శివకృష్ణ, ఆపరేటర్లు రవీందర్, ఉప్పుల మధు, భూపెల్లి రాకేశ్ పాల్గొన్నారు.

కరాటే పోటీల్లో రాణించిన విద్యార్థులు



విద్యార్థులను అభినందిస్తున్న కరస్పాండెంట్లు

గంగాధర: ఒకినావా మార్షల్ ఆర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని అంబేడ్కర్ ఇం డోర్ స్టేడియంలో నిర్వహించిన ఇంటర్ స్టేట్ కరాటే చాంపియన్ పోటీల్లో మండల కేంద్రా నికి చెందిన వివేకానంద విద్యార్థులు రాణించా రు. ఎ. అక్షిత గోల్డ్ మెడల్, కె.స్వరన్ ప్రజ్వల్, ఎన్. అక్షిత్, అక్షర, నిఖిల్ సిల్వర్ మెడల్ సాధిం చారు. శ్రీహాసిని, సృజన, అక్షిత, సాహితిక, వరూధిని, భగీరథ్, పవన్‌కుమార్, హర్షవర్ధన్, అభినయ్ కాంస్య పతకాలు సాధించారని కర స్పాండెంట్ లక్ష్మారెడ్డి పేర్కొన్నారు. పతకాలు సాధించిన విద్యార్థులను ఉపాధ్యాయులు, విద్యార్థులు అభినందించారు.

మూడు వాహనాలు సీజ్

శంకరపట్నం: సరైన పత్రాలు లేని మూడు వాహనాలను హుజూరాబాద్ ఎంవీఐ సిరాజు ద్దీన్ సీజ్ చేశారు. మండలంలోని మక్త –కేశవప ట్నం రోడ్డుపై గురువారం స్పెషల్ డ్రైవ్‌లో వాహన పత్రాలను తనిఖీ చేశారు. సరైన పత్రాలు లేని ఆటోలను సీజ్ చేసి కేశవపట్నం పోలీస్‌స్టేషన్ తరలించారు. మార్చి 31వరకు స్పెషల్ డ్రైవ్ చేపడుతామని తెలిపారు.

చేతిపంపు ప్రారంభం



గంగాధర: మండలంలోని హిమ్మత్‌నగర్ గ్రా మంలోని ఎస్సీకాలనీలో తాగునీటి ఎద్దడి నివా రణకు ఫాతిమానగర్ అడోరేషన్ సహకారంతో వేసిన చేతిపంపును గురువారం సర్పంచ్ మాల చంద్రయ్య ప్రారంభించారు. కార్యక్రమంలో డైరెక్టర్ సిస్టర్ ప్రీత, సిస్టర్ దీప్తి, కరుణ, మర్రి మల్లేశం, నరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, రూప, స్రవంతి, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

నూతన కార్యవర్గం



నూతన కార్యవర్గ సభ్యులకు సన్మానం

గన్నేరువరం: మండల కేంద్రంలో గన్నేరువరం శ్రీ కృష్ణయాదవ సంఘం నూతన కార్యవర్గాన్ని గురువారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా పెద్ది శ్రీనివాస్, ఉపాధ్యక్షుడిగా వేణు, కార్యదర్శిగా నర్సయ్య, కార్యవర్గసభ్యులుగా ఎల్లయ్య, సం తోష్, మహేష్, దుర్గవ్వ, కమలవ్వ నియామక మయ్యారు. కార్యక్రమంలో బాలరాజు, పాశం శ్రీనివాస్, ముడికే శ్రీనివాస్, కనుకయ్య, ప్రభాకర్, రాజు, గోపాల్, దామోదర్, నాగభూ షణం పాల్గొన్నారు.

వెలుగులు విరజిమ్మేదెన్నడో..?

- సెంట్రల్ లైటింగ్ వ్యవస్థ లేక ఇబ్బందిపడుతున్న ప్రజలు
- ఎమెల్సీ, ప్రభుత్వ విప్ కౌశిక్‌రెడ్డి, జెడ్పీ చైర్‌పర్సన్ కనుమల్ల విజయ చొరవ తీసుకోవాలని వేడుకోలు
- శ్రీరామనవమి నాటికి పూర్తి చేయాలని భక్తుల కోరిక
- రూ. 38 లక్షల అంచనా వ్యయంతో ప్రతిపాదనలు



మండల కేంద్రంలో సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేయాల్సిన ప్రధాన కూడలి

ఇల్లందకుంట: సెంట్రల్ లైటింగ్ వ్యవస్థ లేక మం డల ప్రజలు అవస్థలు పడుతున్నారు. భద్రాద్రి తర్వాత అంతటి ప్రాముఖ్యత కలిగిన శ్రీసీతారా మచంద్రస్వామి ఆలయం ఇల్లందకుంటలో ఉం ది. ఆలయం నుంచి గ్రామ పంచాయతీ వరకు సెంట్రల్ లైటింగ్ వ్యవస్థ ఏర్పాటుకు రాబోయే శ్రీరామనవమి బ్రహ్మోత్సవాలలోపు నిధులు మం జూరు చేసి పనులు పూర్తయ్యేలా స్థానిక ఎమ్మెల్సీ, ప్రభుత్వ విప్ కౌశిక్‌రెడ్డి, జెడ్పీచైర్‌పర్సన్ కనుమల్ల విజయ ప్రత్యేక చొరవ తీసుకోవాలని, చిరకాల స్వప్నం నెరవేరేలా చూడాలని, మండల కేంద్రం కొత్త శోభను సంతరించుకునేలా చూడాలని ప్రజలు, భక్తులు కోరుతున్నారు.

విద్యుత్ దీపాలు లేక అవస్థలు

మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం ముందున్న ప్రధాన కూడలి వద్ద అమర్చిన విద్యుత్ దీపాలు సరిగా వెలగక చీకటిగా ఉంటుం ది. దీంతో వాహనచోదకులు, బస్సు కోసం వేచి చూసే ప్రయాణికులు తీవ్ర అవస్థలు పడుతు న్నారు. గ్రామపంచాయతీ దగ్గర ఎంపీడీవో కార్యాలయానికి వెళ్లే చౌరస్తాలోని దీపాలు కూడా అధికారుల నిర్లక్ష్యంతో నిర్వహణ సరిగా లేక ఒకటి రెండు వెలగడం లేదు. దీంతో రాత్రివేళ వాహనదారులు తరుచూ ప్రమాదాల బారిన పడుతున్నారు. పలుమార్లు సంబంధిత అధికారు లకు మరమ్మతుల విషయంపై ఫిర్యాదు చేసినా పట్టించుకోవడంలేదని పలువురు ఆరోపిస్తు న్నారు. కొత్త మండలం అయినప్పటికీ ప్రజలకు అవసరమైనా దీపాల ఏర్పాటు చేయడంలో అధి కారులు, ప్రజాప్రతినిధులు నిర్లక్ష్యం వహిస్తు న్నారు. వీధి దీపాల ఏర్పాటుకు ఎక్కువ నిధులు కేటాయించి ప్రధాన వీధులతో పాటు అన్నిచోట్ల లైట్లు ఏర్పాటు చేసి కాలనీలను కాంతివంతంగా తీర్చిదిద్దాలని ప్రజలు కోరుతున్నారు.

నెరవేరని హామీలు...?

మండలం ఏర్పడిన తర్వాత పలు సందర్భాల్లో సెంట్రలో లైటింగ్ ఏర్పాటు చేస్తామని నాయకులు ఇచ్చిన హామీలు నీటి మూటలయ్యాయి. నేటివ రకు హామీలు నెరవేరడంలేదని ప్రజలు విమర్శిస్తు న్నారు. కనుమల్ల విజయ స్వస్థలం ఇల్లందకుంట కావడం జెడ్పీటీసీగా ఇక్కడి నుంచి గెలుపొంది జెడ్పీచైర్‌పర్సన్‌గా నియామకమయ్యారు. ప్రత్యేక నిధులు సమకూర్చి సెంట్రల్ లైటింగ్ పనులు త్వరగా పూర్తి చేసేలా కృషి చేస్తారని మండల ప్రజలు నమ్ముతున్నారు.

నిధులు మంజూరు చేయాలి



అధికారులు తక్షణం స్పందించి యుద్ధ ప్రాతిపదికన నిధులు మంజూరు చేయించి పనులు ప్రారంభమయ్యేలా చూడాలి. ప్రతిసారి రాముని తలంబ్రాలవరకు పనులు పూర్తిచేస్తామని చెబుతున్నా పనులు చేయడంలేదు. ఈసారైనా పనులు జరిగేలా కృషి చేయాలి. సెంట్రల్ లైటింగ్‌తో మండలకేంద్రంతోపాటు ఆలయం కొత్త కళను సంతరించుకుంటుంది.

– కంకణాల శ్రీలత, సర్పంచ్

సీఎం దృష్టికి తీసుకెళ్తా..



రూ. 38లక్షల అంచనా వ్యయంతో 60మీటర్లకు ఒకటి చొప్పున 18 స్తంభాలకు సంబంధించినా ప్రతిపాదనను గతంలో ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి గంగుల దృష్టికి తీసుకెళ్లాను. మరోసారి ప్రతిపాదనను సీఎం దృష్టికి తీసుకెళ్లి నిధులు మంజూరయ్యేలా కృషి చేస్తాను. శ్రీరామనవమి నాటికి పనులు పూర్తయ్యేలా చూస్తాను.

– కనుమల్ల విజయ, జెడ్పీచైర్ పర్సన్

'కంటి వెలుగు' దేశానికే ఆదర్శం

చొప్పదండి: కంటి వెలుగు కార్యక్రమం దేశానికే ఆద ర్శమని, అందరూ సద్వినియోగం చేసుకోవాలని మున్సిపల్ చైర్‌పర్సన్ గుర్రం నీరజ కోరారు. మం డల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గురువారం కంటి వెలుగు కార్యక్రమాన్ని పరిశీలిం చారు. అర్హులైన వారికి కళ్లద్దాలను వైద్యాధికారులు మంజూరు చేయగా, చైర్‌పర్సన్ పంపిణీ చేశారు. ప్రతి వ్యక్తికి కంటి పరీక్ష చేయడమే లక్ష్యంగా అధికా రులు, సిబ్బంది పని చేయాలని సూచించారు. కార్య క్రమంలో వైద్య సిబ్బంది, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

మానకొండూర్‌రూరల్: మండలంలో వెల్ది ప్రాథ మిక ఆరోగ్యకేంద్రం పరిధిలోని లక్ష్మీపూర్‌లో గురు వారం కంటి పరీక్షలు నిర్వహిస్తున్నారు. 120 మం దికి పరీక్షలు చేసి అవసరమైన వారికి అద్దాలు, మం దులు పంపిణీ చేశామని డాక్టర్ బియాబని తెలి పారు. ఈకార్యక్రమంలో సిబ్బంది బీరయ్య, ప్రభా కర్, గంగా, పావని, పుష్పలత, ఎండీ ఇజాజ్, జుబేర్ తదితరులు పాల్గొన్నారు.



గంగాధర: మల్లాపూర్‌లో పరీక్షలుచేస్తున్న సిబ్బంది

గంగాధర: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని మల్లాపూర్ గ్రామ సర్పంచు ఆకుల శంకర్ సూచించారు. గ్రామంలో కంటి వెలుగు కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామ స్తులందరూ కంటి పరీక్షలు చేసుకొని అవసరమున్న వారు ఆపరేషన్లు చేసుకోవడం, కళ్లద్దాలు తీసుకో వాలని సూచించారు.

ఎమ్మెల్యే రసమయి పల్లెబాట

మానకొండూర్: తిమ్మాపూర్ మండలంతోపాటు అలుగునూర్, మహాత్మానగర్, రామకృష్ణకాలనీ, ఇందిరానగర్, నుస్తులాపూర్, మక్తపల్లె, నల్లగొండ, పోలంపల్లి, మల్లాపూర్, మన్నెంపల్లి, పోరండ్ల గ్రామాల్లో తొలిపొద్దు కార్యక్రమంలో భాగంగా మానకొండూర్ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ గురువారం పర్యటించారు. ప్రజలు, రైతుల సమస్యలు తెలుసుకున్నారు. రోడ్లు, కాలువలు, పారిశుధ్య నిర్వహణ తీరును పరిశీలించారు. ఆయా గ్రామాల్లో ప్రజలు రసమయికి స్వాగతం పలికారు. లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి కల్యాణలక్ష్మి, షాదీముబారక్ సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ చేశారు. నిత్యం అందుబాటులో ఉంటా, ఏ సమస్య ఉన్నా తన దృ ష్టికి తీసుకురావాలని సూచించారు. కార్యక్రమంలో తహసీల్దార్ కనకయ్య, బీఆర్ఎస్ మండల అధ్య క్షుడు రావుల రమేష్, రాష్ట్ర నాయకుడు కేతిరెడ్డి దేవేందర్‌రెడ్డి, వైస్ ఎంపీపీ ల్యాగల వీరారెడ్డి, కార్పొరేటర్ సల్ల శారద, సర్పంచులు, ఎంపీటీసీలు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



చెక్కులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే రసమయి

రైతుల అర్ధనగ్న ప్రదర్శన



అర్ధనగ్న ప్రదర్శన చేస్తున్న రైతులు

వీణవంక: మండలంలోని చల్లూరు, ఇప్పలపల్లి గ్రామాలలోని మానేరువాగులో ఇసుక క్వారీలను నిలిపివేయాలని కోరుతూ వాగు వద్ద రైతులు చేపట్టిన దీక్ష మూడో రోజుకు చేరింది. అధికారు లకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని ఆగ్రహం వ్యక్తం చేస్తూ అర్ధనగ్న ప్రదర్శన చేశారు. ఎలాంటి అనుమతులు లేకుండా ఇసుక తోడుతు న్నారని, అక్రమంగా నిలువచేసిన డంపులను సీజ్ చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మానేరు పరిరక్షణ సమితి జిల్లా అధ్యక్షుడు మార్వాడి సుదర్శన్, ముదిగంటి వెంకట్‌రెడ్డి, వినో ద్‌కుమార్, కోమాల్‌రెడ్డి, రవీందర్, తిరుపతిరెడ్డి, సాగర్, రాజేందర్, తిరుపతి తదితరులు ఉన్నారు.

డ్రైనేజీ పనులు ప్రారంభం



రామడుగు: మండలంలోని శానగర్ గ్రామంలో మురుగుకాలువ నిర్మాణ పనులను గురువారం ఎం పీపీ కలిగేటి కవిత ప్రారంభించారు. మండల ప్రజా పరిషత్ నిధులతో పనులు చేపడుతున్నామని పేర్కొన్నారు. కార్యక్రమంలో సర్పంచు కవిత,ఎంపి టీసీ పద్మ,ఉపసర్పంచు వెంకటనర్సయ్య తదిత రులు పాల్గొన్నారు.

'దళితబంధు'పై సమీక్ష



జమ్మికుంట: రెండో విడుత దళితబంధు త్వరగా పూర్తి చేసి లబ్ధిదారులకు యూనిట్లు అందించాలని అదనపు కలెక్టర్ శ్యామ్‌ప్రసాద్‌లాల్ అధికారులకు సూచించారు. గురువారం మున్సిపల్ కార్యాలయం లో అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించా రు. హుజూరాబాద్ నియోజకవర్గంలో 18, 021లబ్ధి దారులను ఎంపిక చేశామన్నారు. లబ్ధిదారులు వ్యాపారంలో లాభాలు సాధింఆర్థికంగా ఎదగాల న్నారు. ఎస్సీ కార్పొరేషన్ ఈడీఈ నాగార్జున, ఆర్ డీవో హరిసింగ్, తహసీల్దార్ రాజేశ్వరి, మున్సిపల్ కమిషనర్ సమ్మయ్య, ఎంపీడీవో కల్పన, ఎంపీవో సతీష్‌కుమార్, సీఐ రామచందర్‌రావులున్నారు.

నియామకం

శంకరపట్నం: బీఎస్పీ రాష్ట్ర కార్యదర్శిగా మండలం లోని మొలంగూర్ గ్రామానికి చెందిన జక్కని సంజ య్‌కుమార్‌ను నియమించినట్లు రాష్ట్ర అధ్యక్షుడు ఆర్ఎస్. ప్రవీణ్‌కుమార్ తెలిపారు. రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో నియామకంచేశామన్నారు. తనపై నమ్మకంతో పదవి కేటాయించినందుకు సంజయ్ కృతజ్ఞతలు చెప్పారు.

పేద కుటుంబానికి ఆర్థిక సాయం

చొప్పదండి: మండలంలోని మంగళపల్లి గ్రామానికి చెందిన పెద్దెల్లి లచ్చయ్య ఇటీవల మృతి చెందాడు. కరీంనగర్‌కు చెందిన ఆధార్ స్వచ్ఛంద సంస్థ ఐదువేల ఆర్థిక సాయం చేయగా కరీంనగర్‌కు చెం దిన కార్పొరేటర్ కంసాల శ్రీనివాస్ గురువారం మృతుడి కుటుంబ సభ్యులకు అందించారు. కార్యక్రమంలో నరేశ్, అరుణ్, అజయ్, కోటేశ్వర్, సాంబయ్య, అశోక్, క్రాంతి, పృథ్వీ, ప్రభాకర్, తది తరులు పాల్గొన్నారు.

బీజేపీ స్ట్రీట్ కార్నర్ మీటింగ్

రైతుల సంక్షేమం కోసం నిరంతరం కృషి

చొప్పదండి: కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం నిరంతరం కృషిచేస్తోందని, ఎరు వుల కోసం రాయితీల రూపంలో ఎకరానికి రూ. 12 వేలు భరిస్తోందని బీజేపీ జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి అన్నారు. మండలంలోని కాట్నపల్లిలో గురువారం స్ట్రీట్ కార్నర్ సమావేశంలో మాట్లాడా రు. ప్రధానమంత్రి దీన్‌దయాల్ ఉపాధ్యాయ గ్రామ జ్యోతి యోజన ద్వారా వ్యవసాయ క్షేత్రాలకు మెరు గైన విద్యుత్ సరఫరా కోసం ట్రాన్స్‌ఫార్మర్లకు నిధు లు మంజూరు చేస్తోందన్నారు. రుణాలు ఇచ్చేం దుకు నాబార్డు, ఇతర బ్యాంకులు, సహకార సం ఘాలకు రూ. 20 లక్షల కోట్లు అందిస్తోందన్నా రు. ప్రధానమంత్రి ఫసల్‌బీమా యోజన రాష్ట్రంలో అమ లు చేయకపోవడం దారుణమన్నారు. మాజీ ఎమ్మె ల్యే శోభ, మండలశాఖ అధ్యక్షుడు సుదర్శన్‌రెడ్డి, నర్సింహారెడ్డి, రాజేశ్వర్‌రెడ్డి, సాగర్, నరేందర్‌రెడ్డి, వెంకటేశ్, రాములు, రమణారెడ్డి, వీరేశం ఉన్నారు.

హామీలు విస్మరించిన ప్రభుత్వం

హుజూరాబాద్ : కేంద్ర ప్రభుత్వ పథకాలను నాయకులు, కార్యకర్తలు ప్రజల్లోకి తీసుకెళ్లాలని ఎస్సీమోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి జాడిబాల్‌రెడ్డి అన్నారు. పట్టణంలో బీజేపీ స్ట్రీట్ కార్నర్ సమావే శంలో మాట్లాడారు. రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను విస్మరించిందన్నారు.

ఎన్నికలకు ముందే నిధులు ఖర్చు చేయాలి

గంగాధర: కొండగట్టు ఆలయానికి మంజూరు చేస్తానన్న ఐదు వందల కోట్ల రూపాయలను ఎన్నిక లకు ముందే మంజూరు చేసి ఖర్చు చేయాలని బీజేపీ పార్లమెంట్ కన్వీనర్ బోయిన్‌పల్లి ప్రవీ ణ్‌రావు డిమాండ్ చేశారు. మండలంలోని కొండ య్యపల్లి గ్రామంలో గురువారం నిర్వహించిన ప్రజాగోస బీజేపీ భరోసా కార్యక్రమంలో పాల్గొ న్నారు. కొండయ్యపల్లి, చర్లపల్లి,కుర్మపల్లి గ్రామ బూత్ కన్వీనర్లతో సమావేశం నిర్వహించారు. నాయకులు రామానుజం, కళ్యాణ్, నర్సింహారెడ్డి, శ్రీనివాస్, అశోక్ పాల్గొన్నారు.



చొప్పదండి: మాట్లాడుతున్న కృష్ణారెడ్డి

కుటుంబపాలనను అంతమొందించాలి

శంకరపట్నం: రాష్ట్రంలో కుటుంబ పాలనను అంత మొందించాలని బీజేపీ జిల్లా కార్యదర్శి రంగు భాస్కరాచారి అన్నారు. మండలంలోని కొత్తగట్టు గ్రామంలో బీజేపీ స్ట్రీట్ కార్నర్ మీటింగ్‌లో మాట్లా డారు. కేంద్ర ప్రభుత్వ నిధులతో గ్రామాలు అభివృ ద్ధి చెందుతున్నాయని, ఎన్నికల హామీలను ముఖ్య మంత్రి కేసీఆర్ అమలు చేయకుండా కాలయాపన చేస్తున్నారని విమర్శించారు. ఉద్యోగాల భర్తీ, పేదలకు డబుల్‌బెడ్‌రూం, దళితబంధు, రైతులకు రుణమాఫీ చేయాలని డిమా ండ్ చేశారు. రాష్ట్రంలో వచ్చేది బీజేపీ ప్రభుత్వమేనని అన్నారు. సమావేశం లో మండల అధ్యక్షుడు అనిల్, జిల్లా ఉపాధ్యక్షుడు వెంకట్‌రెడ్డి, రాజిరెడ్డి, నరేందర్, శ్రీనివాస్, చొక్కా రెడ్డి, ఆదిరెడ్డి, ఇంద్రసేనారెడ్డి పాల్గొన్నారు.

విద్యార్థులకు స్కూల్ బ్యాగులు

ఇల్లందకుంట: మండలంలోని మల్యాల గ్రామం ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థుకు గురువారం యూత్‌ఫర్ సేవ- చిగురుసేవ సంస్థ హన్మకొండ ఆధ్వర్యంలో స్కూల్ బ్యాగులు, పరీక్షా సామగ్రిని సంస్థ వలంటీర్లు నద్దునూరి కుమార్, శివకుమారి, ప్రవీణ్‌కుమార్ సమక్షంలో వితరణ చేశారు. కార్యక్ర మంలో హెచ్ఎం విజేందర్‌రెడ్డి, ఉపాధ్యాయ బృం దం రాజేందర్‌రెడ్డి, సరోజ, పద్మారెడ్డి, శ్రీనివాస్, రాజేశ్‌బాబు తదితరులు పాల్గొన్నారు.



సంస్థ అందించిన బ్యాగులతో విద్యార్థులు

ఆధ్యాత్మికం

శివపార్వతుల కల్యాణం

జమ్మికుంట: మున్సిపల్ పరిధి అబాది జమ్మి కుంట గ్రామంలోని శ్రీ మహాదేవలింగేశ్వర స్వామి దేవాలయంలో శివ పార్వతుల కల్యా ణం గురువారం కనుల పండువగా నిర్వహిం చారు. మహాశివరాత్రి పర్వదిన వేడకలలో భాగంగా పండితులు ఎలుబాక ఫణిశర్మ ఆధ్వ ర్యంలో నిర్వహించిన వేడుకలో మున్సిపల్ చైర్మన్ తక్కళ్లపెల్లి రాజేశ్వర్‌రావు దంపతులు, భక్తులు అధిక సంఖ్యలో హాజరై స్వామి వారికి మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం మ హా అన్నదానం నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు సదాశివుడు, కౌన్సి లర్లు దయ్యాల శ్రీనివాస్, బోగం సుగుణ, కార్య నిర్వాహక అధ్యక్షుడు పంజాల అనిల్, ప్రధాన కార్యదర్శి వేణుమాధవ్, సభ్యులు కరంకొండ అంజనేయులు, బోళ్ళ స్వామి, కొమ్ము అశోక్ తదితరులు పాల్గొన్నారు.

అన్నదానం

మున్సిపల్ పరిధిలోని శ్రీ విశ్వేశ్వరస్వామి శివా లయం(బొమ్మలగుడి)లో కాంగ్రెస్ పార్టీ పట్టణ మహిళా అధ్యక్షురాలు పూదరి రేణుక ఆధ్వర్యంలో కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు పత్తి కృష్ణారెడ్డి జన్మదినం సందర్భంగా అన్నదానం చేపట్టారు. ఈసందర్భంగా ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో శివకుమార్‌గౌడ్, హరీ శ్‌రెడ్డి, కనుమల్ల రామకృష్ణ, శంకర్, మంద అశోక్‌గౌడ్, గంగారం మహేష్, సురేష్ తదిత రులు పాల్గొన్నారు.

గ్రామ దేవతల విగ్రహ ప్రతిష్ఠాపన

మండలంలోని కోరపల్లిలో గ్రామ దేవతలు భూలక్ష్మి, మహాలక్ష్మి, బొండ్రాయిల ప్రతిష్ఠా పన మహోత్సవం ఘనంగా నిర్వహించారు. వేద పండితులు వెన్నంపల్లి వెంకటసత్యనారా యణశర్మ, జగన్‌మోహన్‌శర్మలు వేద మంత్రో చ్చరణల మధ్య ప్రత్యేక పూజలు చేశారు. గ్రామస్తులు బోనాలు సమర్పించారు. అనం తరం మహా అన్నదానం చేపట్టారు. బీజేపీ ఎమ్మెల్యే ఈటల రాజేందర్, హుజురాబాద్ నియోజకవర్గ బీఆర్ఎస్ ఇన్‌చార్జి గెల్లు శ్రీనివా స్‌యాదవ్, ఎన్ఎస్‌యూఐ రాష్ట్ర అధ్యక్షుడు బల్మూరి వెంకట్ హాజరై మొక్కులు చెల్లించుకు న్నారు. సర్పంచ్ రమరాజయ్య, ఎంపీటీసీల ఫోరం అధ్యక్షురాలు మమతమోహన్, బీఆ ర్ఎస్ సీనియర్ నా యకులు సమ్మిరెడ్డి, రాజ్‌కు మార్, కౌన్సిలర్ శ్రీపతి నరేష్, నాయకులు శ్రీనివాస్‌యాదవ్, మనోహర్‌రావు, శ్రీనివాస్, నరేష్, శ్రీకాంత్, తిరుపతి, భూపతిరాజు తదితరులు పాల్గొన్నారు.

ఏర్పాట్లు పరిశీలన

చొప్పదండి: పట్టణంలోని శివకేశవాలయంలో మహాశివరాత్రిని పురస్కరించుకొని భక్తులకు ఇబ్బంది రాకుండా ఏర్పాట్లు చేస్తున్నామని మున్సిపల్ చైర్‌పర్సన్ గుర్రం నీరజ తెలిపారు. పట్టణ శివారులోని ఆలయంలో వివేకానంద యూత్ క్లబ్ అధ్యక్షుడు దూస రాముతో కలసి ఏర్పాట్లు పర్యవేక్షించారు. అతి పురాతన ఆల యానికి భక్తుల తాకిడి ఎక్కువగా ఉంటున్నం దున బారికేడ్లు ఏర్పాటు చేసి భక్తులకు శీఘ్ర దర్శనం కల్పిస్తామన్నారు. భక్తులకు మౌలిక సదుపాయాలు సిద్ధం చేశామని, ఈ నెల 18 నుంచి 24 వరకు ఆలయంలో జాతర ఉత్స వాలు జరుగుతాయని పేర్కొన్నారు. వెంట నలుమాచు రామక్రిష్ణ, జనగామ సత్యనారా యణ, తదితరులు పాల్గొన్నారు.

కొత్తగట్టుగుట్టపై...

శంకరపట్నం: మహాశివరాత్రికి శైవక్షేత్రాలు ముస్తాబవుతున్నాయి. మండలంలోని కొత్తగ ట్టుగుట్టపై శివాలయంలో ఈ నెల18న తెల్లవా రుజామున అగ్నిగుండాలు, ఉదయం శివకల్యా ణం, అర్ధరాత్రి లింగోద్భవం కార్యక్రమాలు ని ర్వహిస్తామని అర్చకులు తెలిపారు. మండలం లోని కేశవపట్నం, తాడికల్, మెట్‌పల్లి శివాల యాలు, చింతలపల్లిలో భ్రమరాంబికామల్లికా ర్జున ఆలయంలో శివరాత్రి వేడుకలు నిర్వహిం చనున్నారు.

ఆలయ పునరుద్ధరణకు సాయం

వీణవంక: మండలంలోని బేతిగల్ గ్రామంలో ఇటీవల నూతనంగా ప్రతిష్ఠించిన మడేలయ ఆలయానికి బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు గొట్టి ముక్కల రవీందర్‌రావు రూ.25వేల సాయం అందించారు. రవీందర్‌రావును ఆల య కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో సర్పంచ్ సారయ్య, మా దవ రావు, రాజేశ్వర్‌రావు, రజక సంఘం అధ్యక్షుడు సారంగం, సతీశ్, తదితరులు ఉన్నారు.

స్వామివారికి వెండి విగ్రహం బహూకరణ

మండలంలోని బేతిగల్ గ్రామంలో శ్రీ కాత్యాని సహిత మృత్యుంజయ ఆలయం వార్షిక ఉత్స వాల్లో భాగంగా గురువారం స్వామివారి కల్యాణం అంగరంగా వైభవంగా నిర్వహిం చారు. వార్డు మెంబర్ గొట్టిముక్కల రాజేశ్వర్ రావుపద్మజ దంపుతులు రూ.1.50 లక్షల వెండి శివరూప విగ్రహం బహూకరించారు. అదే విధంగా ఉత్సవ మూర్తులకు మంగళసూత్రం ను అందించి భక్తిని చాటుకున్నారు. ఆలయ క మిటీ, పాలకవర్గం రాజేశ్వర్‌రావు దంపతు లను ఘనంగా సన్మానించారు. అనంతరం మహా అన్నదాన కార్యక్రమం చేపట్టారు. అర్చ కులు నవీన్ శర్మ పాల్గొన్నారు.

హెల్త్ డైరీ యాప్‌పై అవగాహన

మానకొండూర్: తిమ్మాపూర్ మండల కేంద్రంలోని జ్యోతిష్మతి ఇంజనీరింగ్ కళాశాలలో గురువారం హెల్త్ డైరీ యాప్‌పై ఐసీ డీఎస్ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. జిల్లా సంక్షేమ అధికారి సబిత మాట్లాడుతూ...మహిళల్లో రక్తహీనత నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, చర్యలు వివరించారు. హెల్త్ యాప్‌ను ప్రతి మహిళ డౌన్‌లోడ్ చేసుకుని ఆరోగ్యంపై అవగాహన పెంచుకోవాలని సూచించారు. అనంతరం జిల్లా లీగల్ సెల్ అథారిటీ ఆధ్వర్యంలో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. అథారిటీ సెక్రెటరీ సృజన్ లీగల్ సెల్ అందించే సేవల గూర్చి వివరించారు. అడ్వకేట్ మహేశ్, ఏసీడీపీవో సరస్వతి, జ్యోతిష్మతి కళాశాల చైర్మన్ సాగర్‌రావు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ విశ్వప్రకాశ్‌బాబు, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ ప్రణీత, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ శ్రీలత పాల్గొన్నారు.

'శ్రీ చైతన్య'లో జిల్లాస్థాయి నైబర్ హుడ్ యూత్ పార్లమెంట్

మానకొండూర్: తిమ్మాపూర్ మండలం మహాత్మానగర్ పం చాయతీ పరిధిలోని శ్రీ చైతన్య ఇంజనీరింగ్ కళాశాలలో నెహ్రూ యువ కేంద్రీయ సంఘటన కరీంనగర్, ఎన్ఎస్ఎస్ సహకారంతో 'నైబర్ హుడ్ యూత్ పార్లమెంట్' అనే అంశం పై జిల్లా స్థాయి కార్యక్రమం గురువారం నిర్వహించారు. వివి ధ ప్రాంతాల నుండి వచ్చిన విద్యార్థులకు అవగాహన కలిగిం చారు. నెహ్రూ యువ కేంద్రీయ ప్రోగ్రాం కో-ఆర్డినేటర్ బి.రవీ ందర్ అతిథులను పరిచయం చేశారు. శ్రీచైతన్య విద్యాసంస్థల చైర్మన్ రమేశ్‌రెడ్డి మాట్లాడుతూ జిల్లాస్థాయి నైబర్ హుడ్ యూత్ పార్లమెంట్ కి సంబంధించిన అంశాలను వివరించేం దుకు సమావేశం ఏర్పాటు చేసిన నెహ్రూ యువ కేంద్రీయ సం ఘటన వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్స్, మీడియా ఇన్‌చార్జి రమేశ్ తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థుల విజ్ఞాన, విహారయాత్ర

రామడుగు: మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులు విజ్ఞాన, విహార యాత్రలో భాగంగా వరంగల్‌కోట, భద్రకాళి టెంపుల్, రామప్ప దేవాలయం, రామప్ప చెరువు, లక్నవరం చెరువు, వేయిస్తంభాల గుడిని సందర్శించారు. విద్యార్థుల వెంట హెచ్ఎం భారతి, టీచర్లు శ్రీనివాస్, సర్వర్, శ్రీలత, కళాప్రపూర్ణ జ్యోతి, శారద, రమేశ్, రాజేందర్ తదితరులున్నారు.